మినీకథ

# బాబ్జీ ధ.సం

— దేవి కిషన్

ఆ రోజు తెల్లవారగట్ల నాలుగు గంటల సమయంలో మా పాడి గేదె ఈనింది. అందరం— అంటే నేనూ, మా శ్రీవారూ, మా అత్తగారూ ఆ గేదె దగ్గరే కూర్చొని. ఆ గేదె గొప్పతనాన్ని. అందాన్ని. అపుడే భూమ్మీద పడిన చిన్నారి దూడ అందాన్ని వర్ణించుకుంటూ వాటికి పరిచర్యలు చేస్తూ కూర్చున్నాము.

ఈ లోగా భళ్ళున తెల్లవారింది— మూడు నిండి నాలుగేళ్ళ ప్రాయంలో ఆరోజే అడుగు పెట్టిన మా తొలికడుపు పంట అయిన పుత్ర శేఖరుడు 'బాబ్జీ' — "అమ్మా" అంటూ ఏడుపులాంటి పిలుపుతో మమ్మల్ని వెతుక్కుంటూ గేదె ఈనిన చోటికి వచ్చాడు.

"రేయ్ బాబ్జీ చూడరా! మనింటికి ఈ రోజు ఇంకో కొత్త చుట్టం వచ్చింది— ఛ-ఛ- చుట్టం కాదురా-మనవాడే. మనలో ఒకడు. ఈరోజు నుంచి ఈ చిట్టిదూడతో కలుపుకొని మొత్తం ఆరుగురం అయ్యాము రా మనింట్లో" — అన్నాను.

బాబ్జీ కళ్ళు విశాలంచేసి దానివంక చూచి. "ఎవలమ్మా ఇది- ఎక్కడి తెచ్చావు. బలె బాగుంది బుల్లిగేది" అంటూ దాన్ని చేత్తో తడుముతూ ఆనందిస్తూ ప్రశ్నించాడు.


"ఎక్కడ నుంచో తేవడం కాదురా నాయనా? ఇంతకాలం ఇది మనింట్లోనే వుంది మనకగుపించకుండా - ఇదిగో ఈ పెద్ద గేదె వుంది చూడు- దీని పొట్టలో దాగి వుంది ఇన్నాళ్ళు - ఈ రోజు బయట కొచ్చింది. ఈ పెద్ద గేదె ఈ దూడకు అమ్మ అవుతుంది-" అన్నాను.

"మరి నువ్వుకూడ అమ్మవే కదమ్మా నాకు"—అన్నాడు బాబ్జీ. "అవున్రా- నేను నీకు ఎలా అమ్మనో- అలాగే ఈ దూడకు ఈ గేదె కూడా అలాగే అమ్మ అవుతుంది" అంటూ వివరించాను.

వాడు గేదె పరిమాణాన్ని. దాని పొట్టను- దాని కడుపునుంచి వచ్చిన దూడను ఎగాదిగా పరీక్షగా చూచి, గిరుక్కున తలతిప్పి నా వంక దీక్షగా చూచి తలవంచుకొని వాణ్ణి వాడు చూచుకొని. "అమ్మా! మరి నేను నీ కడుపు నుంచే వచ్చాను కదూ!—" అన్నాడు.

"అవును నాన్నా! మరి మీ యమ్మను నేనే కదా! కనుక నువ్వు నా కడుపునుంచే వచ్చావు—ఎలాగైతే గేదె కడుపు నుంచి దూడ వచ్చిందో అలాగ."

"మరయితే నాన్న ఎప్పుడూ నానమ్మను 'అమ్మా!' అని పిలుస్తాడెందుకు" అన్నాడు.




"మీ నాన్నగారు మీ నాయనమ్మ కడుపున పుట్టారు గనుక—" అని జవాబిచ్చాను. వెంటనే బాబ్జీ మావారి వంకా, మా అత్తగారి వంకా మార్చి మార్చి చూచి "అన్నీ అబద్ధాలే— ఇంత పెద్ద నాన్న అంత చిన్న నానమ్మ కడుపు నుండి ఎలా వస్తారు!"— అంటూ లేచిపోయాడు. అందరం తెల్లమొహాలేశాము. ○


## రోజంతా తుమ్ముతూ గడపకండి



జలుబు వల్ల ఒక మంచి రోజును పాడవనివ్వకండి. ముక్కు కారడం, ఛాతీలో కఫం మరియు తలభారం. ఇవన్నీ జలుబు లక్షణాలు. మీరు బాధపడుతారు. ఒక మంచి రోజు పాడవుతుంది. మరి అలాంటప్పుడు తెలివైన పని ఎందుకు చేయకూడదు? కోల్డరిన్ వాడి చూడండి. ఇది ప్రత్యేకంగా తయారు చేయబడిన జలుబు బిళ్ల. ఎంతో అనుకూలమైనది. ఎంతో ఉపశమనం ఇస్తుంది.




జలుబుతో బాధ పడటం ఎందుకూ?
జలుబుకు కోల్డరిన్ తీసుకోకూడదూ?

...BC-111-124 TEL